క్లుప్తంగా

నేడు ఉచిత వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో వరంగల్‌కు చెందిన శరత్ మాక్సి విజన్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుధగాని నాగేశ్వరరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే వైద్యపరీక్షలకు పెన్షనర్లు హెల్త్ కార్డులు తీసుకురావాలని కోరారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



తిరుమలగిరిలో శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయరాములు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ భాస్కర్, నరేష్, జనార్దన్, కొండయ్య, హీరూనాయక్ పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

అర్వపల్లి : గురుకుల, వసతి గృహ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ జీడి వీర స్వామి అన్నారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని గురుకులాలు, వసతి గృహాల్లో సంపూర్ణ పౌష్టికాహార భోజన మెనూను అమలు చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వానికి సుమారు రూ.470 కోట్ల అదనపు భారం పడినప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కామన్ డైట్ అమలు చేశారని తెలిపారు. అలాగే కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచడం ద్వారా విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరనున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే సామేల్ కృషి వల్లే నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు, నైపుణ్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

విజయవంతం చేయాలి

నడిగూడెం : హైదరాబాద్‌లో ఈ నెల 19న నిర్వహించనున్న మాదిగ మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు చింత బాబు పిలుపునిచ్చారు. ఆదివారం నడిగూడెం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీకి స్వాగతం పలికి అనంతరం మాట్లాడారు. రాష్ట్రంలో 70శాతం ఉన్న మాదిగలకు సముచిత స్థానం లభించడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహాం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి నరహరి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



పార్వతమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

పెన్‌పహాడ్ : అనంతారం గ్రామానికి చెందిన గజ్జెల పార్వతమ్మ, నాగులపహాడ్ గ్రామానికి చెందిన కుక్కడపు వెంకన్న మృతి చెందగా ఆదివారం మృతుల కుటుంబాలను పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, లిఫ్టు చైర్మన్ మల్లిరెడ్డి సంజీవరెడ్డి, గజ్జెల సైదిరెడ్డి, జానిమియా, వెంకన్న, గొర్ల అంజయ్య, వెంకన్న, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఆదివారం ఆ సంఘం నాయకులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్, గిలకత్తుల రాముగౌడ్, పంజాల రవి, శ్రీకాంత్, రమేష్, వీరమల్లు, రామచంద్రు, అశోక్, నరేష్, కిరణ్, ఉపేందర్, శ్రీనివాస్, కడెం లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

హైవేపై ఇసుక.. పొంచివున్న ప్రమాదం



అర్వపల్లి శివారులో రోడ్డు వెంట పేరుకుపోయిన ఇసుక



సీతారాంపురం వద్ద..

అర్వపల్లి : నకిరేకల్–తానంచర్ల 365 హైవేపై జాజిరెడ్డిగూడెం మండలంలోని మూసీనది వంతెన నుంచి అర్వపల్లి, సీతారాంపురం, బొల్లంపల్లి వరకు రహదారిపై ఇసుక, మట్టి ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. దీంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. పేరుకుపోయిన ఇసుకపైకి ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు వెళ్లినప్పుడు అదుపుతప్పి రోడ్డు పక్కకు పడిపోతున్నాయి. ఈ సందర్భంలో వాహన చోదకులు కిందపడి గాయపడుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు ఈ రహదారి నిర్వహణ చూసే కాంట్రాక్టర్ రోడ్డుపై పేరుకపోయే ఇసుక, మట్టిని తొలగించాల్సి ఉంది. కానీ ఇవి తొలగించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా హైవే అధికారులు రోడ్లపై ఇసుక, మట్టి, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.



అర్వపల్లి సమీపాన ఎస్సారెస్పీ కాలువ బ్రిడ్జి వద్ద..

హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట : రెడ్డి సంక్షేమ సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీసీసీ సభ్యుడు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం విద్యానగర్‌లోని బేబీమూన్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్ యశోద ఆస్పత్రికి చెందిన 13మంది వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో పేదలకు బీపీ, షుగర్, ఈసీజీ, కార్డియాలజీ, బోన్ స్కానింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసినట్లు పేర్కొన్నారు. స్థానిక వ్యాపారుడు యామా ప్రభాకర్ రూ. 15వేల మందులను అందించారని తెలిపారు.అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీటెక్ చదువుతున్న పేద విద్యార్థి మండడి రోహిత్‌కు ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కరీమ్‌భేగ్, తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి, పోలెబోయిన నర్సయ్య యాదవ్, రెడ్డి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, అధ్యక్షుడు గోదాల రంగారెడ్డి, ఉపాధ్యక్షుడు సునీల్‌రెడ్డి, కోశాధికారి చిలుముల శ్రీనివాసరెడ్డి, సభ్యులు కట్కూరి చంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సైదిరెడ్డి, వెన్న వెంకటరెడ్డి, దండ వెంకటరెడ్డి, కాకి మల్లారెడ్డి, సూరం అనిల్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హెల్త్ క్యాంపును ప్రారంభిస్తున్న కొప్పుల వేణారెడ్డి

గ్రామీణులకు అందుబాటులో వైద్యసేవలు

నూతనకల్ : ఉచిత వైద్యశిబిరాల ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్యసేవలు మరింత అందుబాటులో ఉంటున్నాయని మాతా పాలి క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ నాగుల్‌మీరా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మాతా ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. మారుమూల ప్రజలకు ఉన్నతమైన వైద్యం అందించడం కోసం వైద్యశిబిరాలు దోహదపడతాయని తెలిపారు. వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు న్యూరో ఫిజీషియన్ డాక్టర్ చౌటిపల్లి అభిషేక్, గ్యాస్ట్రో ఎంట్రోలజిస్ట్ డాక్టర్ మట్ట రాకేష్‌లు వైద్యపరీక్షలు నిర్వహించారు. సుమారు 100మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎస్‌వీఆర్ ఆస్పత్రి సిబ్బంది, మాతా పాలి క్లినిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడుతున్న డాక్టర్ షేక్ నాగుల్‌మీరా

ఉండ్రుగొండ ఆలయ అభివృద్ధికి కృషి

చివ్వెంల : ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో కృషిచేస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం ఆలయాన్ని సందర్శించి మాట్లాడారు. ఆలయ పరిసరాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 3 కోట్లు మంజూరు చేసిందన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం క్రిష్ణకుమార్, బందకవి క్రిష్ణమోహన్, ఎండీ. షఫీఉల్లా, జ్యోతి కరుణాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉండ్రుగొండ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి

పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ



పస్తాలలో సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేస్తున్న గౌడ సంఘం నాయకులు

నాగారం : మండల పరిధిలోని పస్తాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం గౌడ సంఘం నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటుడు పంజాల జైహింద్ గౌడ్, పరిటాల రవికుమార్ గౌడ్‌లు మాట్లాడారు. బహుజన విప్లవవీరుడు పాపన్న గౌడ్ అని కొనియడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొలకపూరి శ్రీకాంత్‌గౌడ్, పొదిలి రమేష్, గిలకత్తుల రాము, రమేష్, అబ్బయ్య, వడ్లకొండ వెంకన్న, రాములు, చిత్తలూరి రమేష్, లింగయ్య, సోమయ్య, భద్రయ్య, ఆకుల ప్రతాప్, మల్యాల అశోక్, అనిల్, కుమారస్వామి, సుధాకర్, అంజయ్య, శీను, ఖాసీం, సాయి, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలను రూ.26 వేలకు పెంచాలి

అర్వపల్లి : కసూరిబాగాంధీ విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి కనీస వేతనాలను రూ.26వేలకు పెంచాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు పోలెబోయిన కిరణ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కోరారు. 18ఏళ్ల నుంచి కేజీబీవీలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి కేవలం రూ. 9,750 చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు. కనీస వేతనాల జీఓ ప్రకారం కూడా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

మాలధారుల ఇరుముడి

అర్వపల్లి : కోడూరులో ఆదివారం శివ మాలధారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. శివమాలలు ధరించిన స్వాములు గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులు ధరించి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వారిలో మాలధారులు బాకు మల్లయ్య, మన్నె కిష్టయ్య, గణేష్, మోహనాచారి, వెంకన్న, సందీప్, శ్రీను, వెంకట్‌రెడ్డి, సతీష్, వెంకన్న, అర్వయ్య ఉన్నారు.

నేటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు



ముస్తాబైన జాజిరెడ్డిగూడెంలోని దేవాలయం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారం నుంచి జనవరి 15 వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో నెల రోజుల పాటు ధనుర్మాస ఉత్సవాలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తారు. అలాగే ప్రతిరోజు 30పాశురాలను అర్చకులు పఠిస్తారు. కాగా సూర్యోదయానికి ముందే స్వామికి నివేదన కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రతి రోజూ విశేష పూజలు, కుంకుమార్చనలు జరుగుతాయని ఆలయ అర్చకుడు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్ తెలిపారు.

విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు పంపిణీ



కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు పంపిణీ చేస్తున్న దాతలు

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సంక్షేమం కోసం దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కస్తూరిబా గాంధీ పాఠశాల ఇన్‌చార్జ్ జానకి అన్నారు. ఆదివారం వాసవీ ఎస్ఆర్‌వి క్లబ్ సూపర్ బెస్టు క్లబ్ గ్రహీత తల్లాడ శ్రీనివాసు ఆధ్వర్యంలో దాతలు బెలిదె వెంకటేశ్వర్లు–రాజ్యలక్ష్మీల కుమార్తె శ్వేత పెళ్లి రోజు సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తల్లాడ ప్రకాష్‌రావు జ్ఞాపకార్థం 70మంది విద్యార్థులకు ప్లేట్లు, సావిత్రమ్మ జ్ఞాపకార్థం 20మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి సత్యనారాయణ, అనంతుల రవీందర్, పోనుగోటి వెంకటేశ్వర్‌రావు, తల్లాడ మురళి, అశోక్, ఉపాధ్యాయురాలు కోట సుధా పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతుల వైపు.. అన్నదాత చూపు

- డ్రమ్ సీడర్, వెదజల్లే విధానాలపైనే రైతుల ఆసక్తి
- తగ్గుతున్న ఖర్చు, పెరుగుతున్న దిగుబడి

అర్వపల్లి : పంటల సాగు ఖర్చులు పెరుగుతుండటం, కూలీల కొరతను అధిగమించేందుకు రైతులు డ్రమ్ సీడర్ పద్ధతిని వినియోగిస్తున్నారు. అలాగే మరికొందరు వెదజల్లే పద్ధతిని అవలంభిస్తున్నారు. తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పంట చేతికొచ్చే అవకాశం ఉండటంతో రైతులు వరిసాగులో ఈవిధానాన్ని ఎంచుకుంటున్నారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో ఇలా..

ప్రస్తుత యాసంగి సీజన్‌కు గాను జాజిరెడ్డిగూడెం మండలంలో రైతులు సుమారు 20వేల ఎకరాలకు పైగానే వరి పంటలు సాగుచేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ సారి డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతిలో 90 శాతం రైతులు వరి పంటను సాగు చేయడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే కొంత మంది రైతులు డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతిలో వరి విత్తనాలను వేశారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు 4 వేల ఎకరాలకు పైగానే వరి సాగయింది. డ్రమ్ సీడర్, వెదజల్లే విధానం వల్ల నిర్దిష్టమైన అంతరంతో సాళ్లు వస్తాయని అధికారులు చెబుతున్నారు. అలాగే రైతులు పొలంలో తిరిగేందుకు, కలుపు తీయడానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది. సాధారణ పంట సాగుతో పోలిస్తే ఈ విధానంలో పంట పది రోజుల ముందే చేతికొస్తుందని తెలుపుతున్నారు.



అర్వపల్లి శివారులో డ్రమ్ సీడర్ పద్ధతిలో సాగవుతున్న పొలాలు



సీతారాంపురం సమీపంలో..

రెండు ఎకరాలు సాగుచేశా



యాసంగికి గానూ డ్రమ్ సీడర్ పద్ధతిలోనే రెండు ఎకరాల్లో వరిసాగు చేస్తున్నా. ఈ విధానం వల్ల ఖర్చు తగ్గుతుంది. ముందే పంట చేతికొస్తుంది. గతేడాది కూడా విధానంలోనే సాగుచేశాను. ఈ విధానంతో ఏ ఇబ్బందులు ఉండటం లేదు.

\- మర్రి సంతు, రైతు, సీతారాంపురం

ఖర్చు తగ్గుతుంది



డ్రమ్ సీడర్ విధానంలో సాధారణ సాగుతో పోల్చితే ఎకరాకు సుమారు రూ.6 వేల వరకు ఖర్చు తగ్గుతుంది. అలాగే గాలి, వెలుతురు ఈ విధానంలో అనుకూలంగా ఉండటంతో చీడపీడలు తగ్గుతాయి. 90 శాతం మంది రైతులు డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతిని అవలంభిస్తున్నారు.

\- పి.గణేష్, ఏఓ

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడరూరల్ : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తోందని, వ్యవసాయ పరపతి సహకార సంఘాలు రైతులకు తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్, కాపుగల్లులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వెయ్యి మెట్రిక్ టన్నుల ధాన్యం గోదాములను డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసిందని, సన్నధాన్యానికి రూ.500బోనస్ రైతుల ఖాతాలో జమ చేసిందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని అధిక ధర వచ్చినప్పుడు విక్రయించుకునేందుకు నిర్మించిన గోదాములను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చివరి ఆయకట్టులోని భూములు ఎండకుండా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో లిఫ్టులను నిర్మిస్తున్నామన్నారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ మాట్లాడారు. రైతులకు అనేక రకాల రుణాలతో పాటు ఎరువులు, విత్తనాలు సహకార సంఘాల ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే వ్యవసాయ యంత్రాలు, సబ్సిడీపై రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టీపీసీసీ సభ్యులు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, డీసీఓ జి.శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్‌లు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, నంబూరి సూర్యం, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, ఇర్ల సీతారాంరెడ్డి పాల్గొన్నారు.



గుడిబండలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం..

నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తెలిపారు. మండలంలోని గుడిబండ, తొగర్రాయి, చిమిర్యాల, మంగళితండా, రెడ్లకుంటలలో రూ.2.80కోట్లతో నూతన గ్రామపంచాయతీ భవనాలు, బీటీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. విడతల వారీగా అన్ని రోడ్లను డబుల్, బీటీరోడ్లుగా నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం

నేరేడుచర్ల : ఢిల్లీలో రైతులు శాంతియుతంగా నిరసన చేస్తుంటే వారిపై కేంద్ర ప్రభుత్వం బయోగ్యాస్‌ను ఉపయోగించడాన్ని నిరసిస్తూ సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు అమానుషంగా బయోగ్యాస్‌ను ఉపయోగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంబటి భిక్షం, వాసా పల్లయ్య, సయ్యద్‌హుస్సేన్, వాస కరుణాకర్, లక్ష్మి, పావని, వినయ్‌కుమార్, రజాక్, నాగేంద్ర, యాదగిరి, దేవయ్య, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

శ్రీదత్త స్వామికి సామూహిక అభిషేకాలు

పెన్‌పహాడ్ : లింగాల గ్రామ శివారులో పురోహితుడు ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్మించబడిన శ్రీ దత్త కుటీర్‌లో ఆదివారం శ్రీ దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్త స్వామికి సామూహిక అభిషేకాలు జరిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. మండలంలోని పరిసర ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. సోమవారం లింగాల గ్రామంలో దత్త స్వామి ఊరేగింపు ఉంటుందని పురోహితులు తెలిపారు.



శ్రీదత్త స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న వెంకటేశ్వరరావు

మునగాల : అర్హులైన పేదలకు స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం మండలంలోని కొక్కిరేణిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ సంవత్సరం పూర్తయినప్పటికీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో పదేళ్లుగా అనేక పేద కుటుంబాలు నేటికీ పూరి గుడిసెల్లోనే కాలం వెళ్లదీస్తున్నాయని, వారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పేదల కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం చేపడుతుందన్నారు. ఆయన వెంట పార్టీ మండల కమిటీ సభ్యుడు రేఖ లింగయ్య, శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, నాయకులు రావులపెంట బ్రహ్మం, సైదులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడకాల వెంకటయ్య అనారోగ్యంతో ఆదివా రం మృతి చెందారు. దీంతో ఆ పార్టీ నాయకులు అతడి మృతదేహానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, నాయకులు బీరవోలు వాసుదేవరెడ్డి, నిమ్మల శేఖర్, కాటమయ్య, కె.కరుణాకర్‌రెడ్డి, వీరారెడ్డి, సైదులు, అశోక్, వెంకట్‌రెడ్డి, నాగేందర్, బాలరాజు, జితేందర్‌రెడ్డి, నర్సింహారావు, పెద్దరాములు, భాస్కర్, సైదులు, వెంకన్న, కనకయ్య, శ్రీను, జానయ్య పలువురు నాయకులు, తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

నడిగూడెం : బీసీలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు మండవ నాగమణి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 75ఏళ్లుగా అన్ని పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం రాజ్యాధికారం బీసీలకు ఇవ్వాలని కోరారు. కులగణన చేపట్టి జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

కొనసాగుతున్న సర్వే



లోయపల్లిలో సర్వే చేస్తున్న టీఏ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో కలిసి ఎన్యుమరేటర్లు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి సర్వే చేస్తున్నారు. 17 మంది ఎన్యుమరేటర్లు గ్రామాల వారీగా సర్వే చేస్తున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎంపీఓ గోపి తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

గరిడేపల్లి : వాడవాడలా సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. ఆదివారం గానుగబండ గ్రామంలో పార్టీ వంద సంవత్సరాల వేడుకలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి, పంగ సైదులు, మెండే లింగరాజు, తాళ్ల తిరపయ్య, నబిసాహెబ్, పీర్ సాహెబ్, నర్సింహారావు, ఈశ్వరాచారి, వెంకటేశ్వర్లు, అచ్చయ్య, ఆంజనేయులు, వెంకన్న పాల్గొన్నారు.